మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 22 నవంబరు 2023 పేజీలు 8


## జడ్చర్లలలో బిఆర్‌యస్, కాంగ్రెస్
# హోరా.. హోరి..
### - ప్రచారంలో బిజెపి అభ్యర్థి చిత్తరంజన్‌దాస్ కూడా





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికలు కాంగ్రెస్ టిఆర్‌యస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఈ రెండు పార్టీలకు బలమైన క్యాడర్ ఉండడంతోపాటు జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లు విలక్షణ తీర్పు ఇవ్వనున్నారు. ఈ నేపత్యంలోనే భారతీయ జనతాపార్టీ అభ్యర్థి జె.చితరంజన్ దాస్ కూడా జడ్చర్ల బరిలో నిలిచి తన అదృష్టాన్ని పరిక్షించుకోనున్నారు. ఒకప్పుడు యన్‌టి రామారావునే ఓడించిన చిత్తరంజన్ దాస్ కల్వకుర్తి యంఎల్‌ఏ గా రికార్డ్ సృష్టించారు. ఈ సారి అనూహ్యంగా స్థానికత కానప్పటికిని జడ్చర్ల నుండి అతికూడా బిజెపి తరపున పోటీ చేస్తుండడం గమనించిదగ్గ విషయం. ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు దాసు కూడా పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలసి ప్రచారం చేస్తున్నారు. అయితే జడ్చర్లలో బిసి వాటం బలంగా ఉన్నప్పటికిని ప్రస్తుతం ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు ఇటు కాంగ్రెస్, అటు బిఆర్‌యస్ తరుపున పోటీచేస్తుండటంతో మిగతా 2లో

# సీఎం సభను విజయవంతం చేయాలి

- పదేళ్లలో దవాఖానలు, రోడ్లు, విద్య, వైద్యం అన్నీ అభివృద్ధి చేశాం
- పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే అన్ని ఆగిపోతాయి
- శిల్పారామం గేట్లు, సస్పెన్షన్ బ్రిడ్జిని ఇనుప సామాన్లకు అమ్ముకుంటరు
- మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** పదేళ్ల కిందట కూడా కెసిఆర్ మహబూబ్ నగర్ పర్యటనకు హెలికాప్టర్లో వచ్చారని, మళ్లీ మహబూబ్ నగర్ ప్రజా ఆశీర్వాద సభకు హెలికాప్టర్ లో వస్తున్నారని అప్పటికి ఇప్పటికీ జరిగిన అభివృద్ధి చూసి చాలా సంతోషపడతారని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా మిగతా 2లో

## దొరల రాజ్యాన్ని బొందపెట్టి..
# ఇందిరమ్మరాజ్యాన్ని స్థాపిద్దాం

- నాగర్‌కర్నూల్‌లో ఇద్దరుజనార్ధన్ రెడ్డిల బాగోతం జగమెరిగిన సత్యం
- అందలమెక్కే అవకాశం జిల్లాకు వచ్చింది
- ఈ ప్రాంత అబివృద్దే నాలక్ష్యం
- పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి


బిజినేపల్లిలో జరిగిన కాంగ్రెస్‌సభలో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆకలితోనైనా చస్తాం తప్ప పాలమూరు బిడ్డలు ఎప్పుడూ ఆత్మగౌరవాన్ని చంపుకొని బతకరని దొరల రాజ్యాన్ని బొందపెట్టడం ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే తనలక్ష్యమని టిపిసిసి అద్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధి లోని బిజినేపల్లి మండలకేంద్రంలో మంగళ వారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి యాత్ర సభకు రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నాడు నిజాం నిరంకుశపాలననుండి విముక్తి కల్గిన తర్వాత ఉమ్మడి రాష్ట్రానికి పాలమూరు బిడ్డ బూర్గుల రామకృష్ణారావు తొలి ముఖ్య మంత్రిగా అయ్యారని 75సంవత్సరాల తర్వాత ఈ జిల్లాలో పుట్టి నల్లమలలో పెరిగిన నాకు చిన్న వయస్సులోనే పిసిసి అధ్యక్ష పదవి సోనియాగాంధీ మిగతా 2లో


బహిరంగ సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి రాజేశ్‌రెడ్డి

## కేసీఆర్ అవినీతితో
# కాళేశ్వరం కుప్పకూలింది

- ఉమ్మడి పాలమూరులో ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెసే
- రూ.5లక్షలతో రైతుల ఆత్మ హత్యలను వెలకట్టిన కేసీఆర్, నిరంజన్ రెడ్డి
- నీళ్ల నిరంజన్ రెడ్డి కాదు.. కమీషన్ల నిరంజన్ రెడ్డి..
- వనపర్తి బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా, బిర్లా మందిర్ దగ్గర బిక్షం అడుకునే వారని టీ పీసీసీ అధ్యక్షులు ఎముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 9ఏండ్ల కేసీఆర్ అవినీతి పాలనతో కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిపోయిందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. రూ. లక్షల కోట్లు దోపిడీ చేసి కేసీఆర్ కుటుంబం, వారి నాయకులే బాగుపడ్డారని ఆయన విమర్శించారు. స్వాతంత్ర సమర యోధుడు సురవరం ప్రతాపరెడ్డి ఇక్కడి నుంచే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారని, మిగతా 2లో

**నియంత పాలన నుంచి వనపర్తిని విముక్తి చేయాలి... - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘా రెడ్డి**

నిరంజన్ రెడ్డి నియంత పాలన నుంచి వనపర్తిని కాపాడాలని... లేకపోతే గుడి, బడి,సంతలు.. ఆఖరికి మన ఇంటి ముందు ఉన్న స్థలాలు కబ్జా చేస్తాడని కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘా రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. కారు షెడ్డుకు, నిరంజన్ రెడ్డి ఫామ్ హౌస్ కు వెళ్లడం ఖాయమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు శివ సేనా రెడ్డి, కర్ణాటక మంత్రి. సుధాకర్, మాజీ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మాజి ఎంపీపి. శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,కోట్ల రవి, ఎండి. బాబా ,రాణి వేణు, తదితరులు ఉన్నారు.

## అచ్చంపేట బిడ్డగా ఈ ప్రాంత ప్రజల..
# రుణం తీర్చుకుంట

- కాంగ్రెస్ 6 గ్యారంటీలతో ప్రత్యర్థి పార్టలకు వణుకు
- అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణనీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగినగుణపాఠం చెప్పాలని ఈ యుద్ధంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగానిలవాల్సిన బాధ్యత ఉందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు మంగళవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయభేరీ బహిరంగ సభలో కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు. మాజీ ఎంపీ మల్లు రవితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీలతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉక్కిరిబికిరవు తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపిని, రాష్ట్రంలో టిఆర్ఎస్ ను గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు బిడ్డగా నల్లమల ప్రాంతంలో పుట్టిన తనకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పీసీసీ అధ్యక్షునిగా అవకాశం కల్పించడం జరిగిందని, పాలమూరు బిడ్డల ఆశీర్వాదంతో పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయడంకా మోగించాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అచ్చంపేటలో నియంత పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ఓడించి వంశీకృష్ణనీ గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావలసిన అవసరం ఉందని తెలిపారు. అంతకముందు అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రెండుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగి ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు 2018 ఎన్నికల అనంతరం సుమారు ఐదేళ్లుగా నిద్రావస్తలో ఉన్న గువ్వల బాలరాజు ఎన్నికలు వచ్చిన సందర్భంగా నేడు నిద్రమత్తు వీడి ప్రజల్లోకి వస్తున్నారని మిగతా 2లో

## హోరా.. హోరి..

(మొదటి పేజీ తరువాయి)

ఈ రెండు పార్టీలకు ఎన్నిక సవాల్‌గా మారింది. జడ్చర్ల, బాలనగర్, రాజాపూర్, నవాబ్‌పేట్, మిడ్జిల్, ఊర్కొండపేట మండలాలలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఒకరుపై ఒకరు విమర్శనాస్త్రాలు సందించుకోవడం వల్ల ఎన్నికల వాతావరణం ఒక్కసారి వేడెక్కింది. మాజీ మంత్రి సిట్టింగ్ ఎంఎల్ఏ డా॥ లక్ష్మారెడ్డి మరోసారి టిఆర్‌యస్ తరపున బరిలో ఉన్నారు. లక్ష్మారెడ్డికి ప్రత్యర్థిగా పోటీచేస్తారని భావించిన మాజీ యంఎల్ఏ ఎర్ర శేఖర్ అనూహ్యంగా కాంగ్రెస్ వదిలి బిఆర్‌యస్‌లో చేరిపోవడంతో లక్ష్మారెడ్డి తరపున ఎర్రశేఖర్ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ చివరివరకు ఆలోచించి యువనాయకుడు అనురూధ్ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది. జడ్చర్ల మాజీ యంఎల్ఏ డా॥ మల్లురవి అనురూద్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బాదేపల్లి మున్సిపాలిటితోపాటు వివిధ మండలాలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న పార్టీలు నువ్వా... నేనే అంటూ ఎన్నికల ప్రచారంలో రక్తి కట్టిస్తున్నారు. టిఆర్‌యస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తు బిఆర్‌యస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు 6 గ్యారింటీ స్కీంలను వివరిస్తు ప్రజలను ఓట్లు అడుగుతున్నారు. మొదటిసారిగా యంఎల్ఏగా పోటీచేస్తున్న యువనాయుకుడు అనిరుధ్‌రెడ్డి ప్రచారంలో అధికార పార్టీకి ధీటుగా దూసుకెల్తున్నారు. డా॥ లక్ష్మారెడ్డి తనదైన శైలిలో జడ్చర్ల నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. బిజెపి అభ్యర్థి చిత్తరంజన్‌దాస్ ఈ నియోజకవర్గానికి కొత్త వ్యక్తి కావడం ఆయనకు స్థానికుల సహకారం అంతంత మాత్రంగానే ఉండడంతో ఎన్నికల ప్రచారంలో కాస్త వెనకబడ్డారు. మొత్తంపైన అసెంబ్లీ ఎన్నికలు జడ్చర్ల నియోజకవర్గంలో హోరా హోరి ప్రచారంతో హడలెత్తిస్తున్నారు.

## రుణం తీర్చుకుంట

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు అచ్చంపేట బిడ్డగా ఈ ప్రాంత వాసిగా తనకు అచ్చంపేట పై పూర్తి అవగాహన ఉందని రానున్న ఎన్నికల్లో గెలిచి ప్రజల సంక్షేమం కోసం, ఈ ప్రాంత ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని యురేనియం సమస్యకు పరిష్కారం. మహిళా డిగ్రీ కళాశాల. పాలిటెక్నిక్ కళాశాల. పరిశ్రమలు. విద్య వైద్య రంగాల్లో నల్లమల ప్రాంత ప్రజల అవసరాలను తీర్చేందుకు కంకణం కట్టుకున్ననాని తెలిపారు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ రాకుండా చూడాల్సిన బాధ్యత అచ్చంపేట నియోజకవర్గం ప్రజలదేనని పేర్కొన్నారు. ఉద్యమకారులందరినీ టిఆర్ఎస్ పార్టీ నుంచి పొమ్మనకుండా పొగబెట్టి, ఉద్యమ ద్రోహుల అందరిని తన పంచన చేర్చుకున్న కేసిఆర్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, సమస్యలపై పోరాటం సాగించకుండా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోకుండా, కెసిఆర్ కు పాదపూజ చేసే నాయకులకు మాత్రమే కెసిఆర్ ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా అవకాశం కల్పించడం జరుగుతుందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై లాఠీ చార్జి, దాడులు చేసిన, సీమాంధ్ర తొత్తులు తెలంగాణ రాష్ట్రంలో నేడు మంత్రులు, ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారని, వారందరినీ ఇంటికి సాగనంపల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు కార్యక్రమంలో మల్లు రవి. చారకొంద వెంకటేష్. అడ్వకేట్ రాజేందర్. చిక్కుడు అనురాధ. మాజీ ఎంపీపీ రామనాథం.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సీఎం రెడ్డి. జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్. అచ్చంపేట జెడ్పీటీసీ మంత్రియానాయాక్. రాష్ట్ర అధికార ప్రతినిధి చత్రు నాయక్. కోయ్యాల శ్రీనివాసులు. మోపతయ్య. అజయ్ యాదవ్. రాజేష్. గోపాల్ రెడ్డి. గౌరీ శంకర్. బాబా. ఖాదర్ పాష. ఎండీ గౌస్. నర్సయ్య యాదవ్. గిరి వర్ధన్. శ్రీనివాసులు . కటకం రఘు. కాసన్న యాదవ్.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పంపల్లిలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రవిశంకర్ కోరారు మంగళవారం పాఠశాలలో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రార్థన సమయంలో మాదిరి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను విద్యార్థులకు చూపిస్తూ ఓటు వేసే విధానాన్ని వివరించారు. ఓటు వేసే విధానాన్ని ఇంటికి వెళ్లిన తర్వాత తల్లిదండ్రులకు వివరించాలని ఉపాధ్యాయులు కోరారు. ఓటర్లలో చైతన్య నింపేందుకు ప్రత్యేకంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో పోస్టర్లను అంటించి విస్తృత ప్రచారం చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. పాఠశాల విద్యార్థుల చేత మాదిరి ఎన్నికలను నిర్వహించి ఎన్నికల ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల అనురాధ, ఎల్లయ్య, ఆంజనేయులు, సాదియా ఫర్హాత్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంలోని న్యూ టౌన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్ నగర్ లో ఎందుకు పుట్టామని గతంలో బాధపడేవారని, ఇప్పుడు చూస్తే ఇక్కడ ఎందుకు పుట్టలేదని బాధపడతారని చెప్పారు. పట్టణంలో రోడ్లు, డివైడర్లు జంక్షన్ల అభివృద్ధి శిల్పారామం, మినీ ట్యాంక్ బండ్, ఐలాండ్, నెక్లెస్ రోడ్డు, బైపాస్ రోడ్డు, ఐటీ టవర్, మన్యంకొండ ఆలయ అభివృద్ధి కల్వరి టెంపుల్, అబ్దుల్ ఖాదర్ దర్గాతో పాటు, హజ్ హౌస్, ఇంజనీరింగ్ కళాశాలకు జీవో మంజూరు అయిందని చెప్పారు. గాంధీ తరహాలో వెయ్యి పడకలతో ఆధ్యాత్మిక సూపర్ స్పెషాలిటీ దావాఖానా పనులు కేవలం 5 నెలల్లో 50% పైగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. పేదవాడికి అన్ని రకాల వైద్య సౌకర్యాలు మహబూబ్ నగర్ లోనే అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నమన్నారు. అమర్ రాజా కంపెనీతో పదివేల ఉద్యోగాలు లభిస్తాయని, లక్ష ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.

**గతానికి ఇప్పటికీ మార్పు ..** గతంలో పెన్షన్ 200 ఇచ్చేదాన్ని ఇప్పుడు 2016 చేశామని, నీళ్ల కోసం టాంకర్ల వద్ద కొట్లాటలు జరిగేవని, నేడి ఇంటి వద్ద నల్ల ఏర్పాటుచేసి నీళ్లు అందిస్తున్నామని, గతంలో ఎలక్షన్లప్పుడు మతకలోహాలు, అల్లర్లు జరిగేవని గత 15 ఏళ్లలో ఎప్పుడైనా ఇలాంటి సంఘటనలు జరిగాయో ఆలోచించుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సదుద్దేశంతో సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీలకే రూ. 24 కోట్లు కేటాయించిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది అన్నారు. గతంలో మండలానికి ఒక్క ఎల్వోసి అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు.

**50 ఏళ్లు వెనక్కి పోతాం..** గత పది ఏళ్లలో జరిగిన అభివృద్ధి మళ్లీ కొనసాగాలంటే బి ఆర్ ఎస్ ప్రభుత్వమే రావాలని, పొరపాటున కాంగ్రెస్కు అవకాశం ఇస్తే తిరిగి 50 ఏళ్లు వెనక్కి పోతామని చెప్పారు. వెయ్యి పడకల దవాఖాన ఆగిపోతుందని, తీగల వంతెనను ఇనుప సామాన్లకు అమ్ముకుంటారని, శిల్పారామం గేట్లు కూడా అమ్మేస్తారని దుయ్యబట్టారు. మంచినీళ్లకు మళ్ళీ ఇబ్బందులు తప్పవన్నారు. కావున మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోట్లపుడే వచ్చి మద్దె పెట్టి మోసం చేసేవారి మాయ మాటలు నమ్మొద్దని హితువు పలికారు. మహబూబ్నగర్లో జరిగే సీఎం ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. మాజీ మంత్రి పి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, గౌరె కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, బీఆర్ఎస్ కెవి జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడు అన్వర్ పాష, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మరాజ్యాన్ని స్థాపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)



కాంగ్రెస్ బహిరంగసభావేదికపై నేతలు

కట్టబెట్టి పెద్ద బాధ్యతలు అప్పగించిందని గ్రూపులకు అతీతంగా మీబిడ్డగా నన్ను ఆశీర్వదించాలని ముఖ్యమంత్రిగా తనకు అవకాశం ఉందన్న విషయాన్ని ఆయన మర్మగర్భంగా వెల్లడించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో గత మూడు దశాబ్దాలుగా ఇద్దరు జనార్ధన్ రెడ్డిలు పరిపాలించారని వారికి సంబందించిన బాగోతాలు ఒకరిచరిత్ర మరొకరు వారే అనేక సందర్భాల్లో చెప్పుకున్నారని ఇవన్నీ మీకు తెల్సిన విషయాలేనన్నారు.నాలుగు దశాబ్దాలుగా రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్సీ కూచకుళ్లదామోదర్ రెడ్డి మచ్చలేనినాయకుడన్న విషయంమీకుతెల్సిన విషయమేనని ఆయన కుమారుడిని మీ సేవకోసం పంపిస్తున్నందును ఆయననుఆశీర్వదించి గెలిపించాలన్నారు. నాగర్‌కర్నూల్‌లో రాజేష్ రెడ్డిని 25వేల మెజారిటీతో గెలిపించడంతోపాటు పాలమూరు జిల్లాలోని 14 స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రంలో వందసీట్లు సంపాదించే భాధ్యత తనదన్నారు. కాంగ్రెస్‌పార్టీ వస్తే ఏం చేస్తుందన్న సన్నాసులది అజ్ఞానమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కట్టిన అనేక ప్రాజెక్టుల ద్వారా70 లక్షలఎకరాలకు సాగునీరందిస్తున్న విషయాన్ని హైదరాబాద్ అభివృద్ధి ఆదాయ వనరులు ఇతరఅనేక విషయాలు ఇందిరరాజ్యంలోనే వచ్చాయన్న విషయాన్నిఆయన వివరించారు. సింగిల్ విండో డైరెక్టర్‌గా కెసిఆర్ రాజకీయ జీవితం ప్రారంభమైంది కాంగ్రెస్‌తోనేనని ఆతర్వాత యువజన కాంగ్రెస్ తదితరాల్లో పనిచేశారన్నారు.రబ్బరు చెప్పులులేని హరీష్ రావు ఎమ్మెల్యే కాకముందే మంత్రిని చేసిన ఘనత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి దేనని గుర్తు చేశారు. కెసిఆర్ కొడుకుకెటిఆర్ విదేశాలకు వెల్లాడానికి ఐటిఅభివృద్ధి చేసి విదేశాలకు ఐటినిపుణులను పంపించింది రాజీవ్ గాంధీఅన్న విషయాన్ని మరిచిపోతేఎలా అని ప్రశ్నించారు.తెలంగాణా రాష్ట్రం ఇవ్వక పోతే నాంపల్లి రైల్వేస్టేషన్‌లోలేదా బిర్లామందిర్ మెట్ల మీద కెసిఆర్ ఆయన కుటుంభం చిల్లర డబ్బులు అడుక్కునే వారని ఎద్దేవా చేశారు.

● ఎంతోమందిని ముఖ్యమంత్రులుగా అందలం ఎక్కించామని ప్రస్తుతం ఆ అవకాశం పాలమూరు బిడ్డకువచ్చిందనిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేసుకుందామన్నారు.ఈ బహిరంగ సభకు యువజనకాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు కొడిదాల రాముఅధ్యక్షత వహించగా ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపిలు డా.మల్లు రవి,డా.మందా జగన్నాథ్, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి ,కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి రాజేష్‌రెడ్డి పార్టీనేతలు పాల్గొన్నారు.

## కేసీఆర్ అవినీతితో కాళేశ్వరం కుప్పకూలింది

(మొదటి పేజీ తరువాయి)



అయన నుంచి ఇప్పటి రావుల, చిన్నారెడ్డి వరకు ఎవరూ కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. కానీ ఇక్కడ మొదటి సారిగా ఎమ్మెల్యే, మంత్రి అయిన నిరంజన్ రెడ్డి మాత్రం గుడి, బడి, సంతలువదలకుండా వందల భూములు కబ్జా చేస్తూ ఫామ్ హౌస్ లు కట్టుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. ఉద్యమ సమయంలో లేని భూములు, ఇన్ని వందల ఎకరాలు, వందల కోట్లు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. నీళ్ల నిరంజన్ రెడ్డిగా చలామణి అవుతున్న నిరంజన్ రెడ్డి కమీషన్ల నిరంజన్ రెడ్డి అని అన్నారు. వనపర్తి మంత్రి నిరంజన్ రెడ్డి పంచే కట్టుకొని పొలాల్లో తిరుగుతున్నాడని, లాంచ్ వేసుకున్నోడు లాల్ బహదూర్ శాస్త్రి కాలేడని, పంచే కట్టు కున్న ప్రతి ఒక్కడు రాజశేఖర్ రెడ్డి కాలేదని ఏద్దెవా చేశారు. సిరిసిల్ల, సిద్దిపేటకు భారీగా నిధులు కేటాయిస్తూ ఉమ్మడి పాలమూరును కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. పాలమూరు ప్రజల ఆశీస్సులతో ఈ స్థాయిలో ఉన్నానని, వెనుక బడిన ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలని రేవంత్ రెడ్డి కోరారు. వనపర్తిలో పాఠశాలలు, కళాశాలలు పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని, ఆఖరికి కేసీఆర్ చదువుకునే కళాశాల కట్టింది కూడా కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. నిరుద్యోగుల ఆత్మ బలిదానలతో ఏర్పడిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబ, వారి నాయకులకే ఉద్యోగాలు వచ్చాయని, మూడో సారి కేసీఆర్ సీఎం అయితే మనవడు కూడా మంత్రి అవుతాడని విమర్శించారు. ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందని, పాలమూరు –రంగా రెడ్డి ప్రాజెక్టు పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరారు.బి బివాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని కేసీఆర్ మోసం చేశారని.. కాంగ్రెస్ తప్ప కుండా వాల్మీకుల కు న్యాయం చేస్తుందన్నారు. కేసీఆర్, నిరంజన్ రైతుల ఆత్మ హత్యలకు రూ.5లక్షల భీమా వెలకట్టరని.. పంటల భీమా, విత్తన భీమా ఉంటే రైతుల ఆత్మహత్యలు జరగవని అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ఎకరాకు రూ.15వేలు, భూమి లేని వారికీ రూ.12వేలు ఇస్తుంద న్నారు. కేసీఆర్‌ను బొంద పెడితే అత్తకు రూ.4వేలు, కోడలుకు రూ.2 500 లు ఇస్తుందని, రాష్టంలో జరిగే కీలక పరిణామం వనపర్తి నుంచే జరగాలన్నా రు. వనపర్తి అంటేనే చదువులకు నిలయమని, చదువుకున్న వారికీ రూ.5లక్షల బ్యాంకు గ్యారంటీ ఇస్తామని వెల్లడించారు. పాలమూరు ప్రజల వలసలు ఆగాలంటే, పాలమూరు బిడ్డకు శక్తి నివ్వాలని, అందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. సభలో మార్పు కావాలంటే.. కాంగ్రెస్ రావాలి.. కేసీఆర్ బై బై అని ప్రజలతో రేవంత్ రెడ్డి నినాదాలు చేయించారు.

**పాలమూరు –రంగా రెడ్డికి జాతీయ హొదా ..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వలసలకు నిలయమైన పాలమూరు –రంగా రెడ్డికి జాతీయ హొదా కల్పించేలా రేవంత్ రెడ్డి చూడాలని మాజి మంత్రి. చిన్నా రెడ్డి సభలో కోరారు. వనపర్తిలో 10వేల ఎకరాల ఫారెస్ట్ భూమి ఉందని, ఇక్కడ ఇంద్రస్టిరియల్ సెంటర్, ఫారెస్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగలకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. కేసీఆర్ కేబినెట్లో అత్యంత అవినీతి పరుడు ఇక్కడి మంత్రి. నిరంజన్ రెడ్డి అని చిన్నా రెడ్డి నిప్పులు చెరిగారు.

**– మాజి మంత్రి చిన్నా రెడ్డి**

## మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గందం బాలపీరు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణం దళిత వాడకు చెందిన మాజీ కౌన్సిలర్ గందం బాలపీరు మంగళవారం మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. బాలపీర్ మాట్లాడుతూ ఎన్.టి.అర్ అభిమానులుగా కొనసాగుతున్న క్రమంలో తెలుగుదేశం పార్టీ రోజు రోజుకు నిర్వీర్యం అవుతున్నందునా నిరంజన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి తోడుగా ఉండాలని పార్టీలో చేరుతున్నానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బూ పేష్, జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్, వాకిటి శ్రీదర్, నందిమళ్ల అశోక్,వెంకట్ సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి,బాలయ్య, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కూచూర్ గ్రామ ఉప సర్పంచ్ నర్సింహులు గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నవాబ్ పేట మేజర్ న్యూస్:** కూచూరు గ్రామ డిప్యూటీ సర్పంచ్ నర్సింలు గౌడ్, గ్రామ ముదిరాజ్ సంఘం యువకులు పిట్టల రవి, పిట్టల చెన్న కేశవులలతో పాటు వారి మిత్రులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, సంతోష్, సామెల్, ఆనోక్, పెద్ద శేఖర్, చెన్నయ్య, యాదయ్య, రాజు, కురుమయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో లో ఉన్న అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయిలో మద్దతు తెలిపుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డికి ఓటు వేసి గెలిపుకోసం పని చేస్తున్నామని తెలిపారు.

## బిఆర్ఎస్ ఇంటిటి ప్రచారం

### - ధన్వాడ సర్పంచ్ చిట్టెం అమరేందర్ రెడ్డి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** నారాయణ పేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ధన్వాడ మండల కేంద్రంలోని, 226 బూత్ 1,2,3వ వార్డులో ఇంటిటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంక్షేమ పథకాలు, ప్రజలకు వివరిస్తూ, నవంబర్ 30వ తేదీ రోజు మీ అమూల్యమైన ఓటును 'కారు' గుర్తుపై వేసి వేయించి, ఎమ్మెల్యే ఎస్,రాజేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో మరొకసారి గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టెం అమరేందర్ రెడ్డి నీరటి గోవిందు సంద బాలచందర్, వీరేష్ కుమార్ గౌడ్, లంకల్ గోపాల్, కావలి వెంకటయ్య, ఉట్కూర్ చంద్రయ్య, నీలి దొరకనాథ్, కావాలి లక్ష్మయ్య ట్రైలర్, హనుమంతు, రాము, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని అల్లంపూర్ తుంగభద్రా నది సమీపంలో ఏర్పాటు చేసిన చెక్పోస్టు నందు పోలీసులు ఫ్లయింగ్ స్క్వాట్స్ వాహనాలను విస్తృతంగా సోదాలు చేశారు. తెలంగాణలో ఎమ్మెల్యే ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ఉండడంతో అక్కడి ప్రాంతం నుండి అధిక మొత్తంలో డబ్బులు వస్తున్నాయని సమాచారంతో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రీతియాజ్ ఆదేశాల మేరకు తుంగభద్ర నది బ్రిడ్జి దగ్గర చెక్ పోస్ట్ నందు భారీ పోలీసు బందోబస్తు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అల్లంపూర్ ఎస్సై రమేష్ తెలిపారు. ఎవరైనా కర్నూల్ నందికొట్టుకురు రాయలసీమకు చెందిన వాహనాలలో తెలంగాణ ప్రాంతానికి డబ్బులు తీసుకు వస్తే అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ అన్నారు. అలంపూర్‌లోని రేలంపాడు సుల్తానాపురం జిల్లెలపాడు గ్రామాలకు తెలంగాణ ప్రాంతం నుండి అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ఓటర్లు ఏ పార్టీలకు మద్యం డబ్బుకు అమ్ముడుపోకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును నిర్భయంగా ఎవరికైనా వేసుకోవచ్చని తెలిపారు.

## అభివృద్ధి చేశాను.. ఆదరించండి.. : బిఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశాను.... ఆదరించాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంతో పాటు శాఖాపూర్, గుడిబండ, తిమ్మాయిపల్లి, కాటారం, గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు కరెంటు ఇస్తున్న కెసిఆర్ ప్రభుత్వం కావాలా.....లేక మూడు గంటల కరెంటు చాలు అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా.... మీరే నిర్ణయించుకోవాలని సూచించారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, రైతుబంధు మండల కన్వీనర్ తిరుపతిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాజాగోరి, కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ రమేష్ గౌడ్, మదనాపురం మార్కెట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, నాయకులు దేవేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

### - మాజీ సింగల్ విండో చైర్మన్ రావుల సురేందర్ నాథ్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్:** ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ దేనని కొత్తకోట మాజీ సింగల్ విండో చైర్మన్ రావుల సురేందర్ నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండల పరిధిలోని కానాయపల్లి తాండలో కాంగ్రెస్ అభ్యర్థి జి. మధుసూదన్ రెడ్డి తరపున కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల కార్డును తీసుకుని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కొత్తకోట మాజీ సింగల్ విండో అధ్యక్షులు రావుల సురేందర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కానాయపల్లి గ్రామానికి చెందిన 80 మంది టిఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి కండువాల కప్పి ఆహ్వానించారు. కానాయపల్లి గ్రామాన్ని శంకర సముద్రం రిజర్వాయర్లో మునిగిపోతే గ్రామాన్ని కాళీ చేయాలని ప్రభుత్వం ఆశిస్తే నేటి వరకు కానాయపల్లి గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి విఫలమయ్యారని అన్నారు. కానాయపల్లి గ్రామంలో ఎస్సీ కాలని, ఆర్అండ్ఆర్ సమస్యల పై మాట్లాడితే నీవు వన్ టైం సెటిల్మెంట్ చేస్తానని హామీ ఇచ్చి నేటికి పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగి చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోకరయ్య, లక్ష్మీనారాయణ, రాములు, బందన్న, శ్రీనివాసులు, శివకుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ ఓటింగ్ ప్రక్రియను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలి

### - వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి ఐడిఓ సిలోని ప్రజావాణి హాల్లో మంగళవారం హెూమ్ ఓటింగ్ పోలింగ్ సిబ్బందికి, మైక్రో అబ్జర్వర్లకు రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావుతో కలిసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21, 22 తేదీలలో నిర్వహించే హెూమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలో పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల అధికారులకు ఆదేశించారు. హెూమ్ ఓటింగ్ నిర్వహించే అధికారులు సిబ్బంది అధికారిక హెూమ్ ఓటర్ల జాబితాను, ఎలక్షన్ మెటీరియల్ ను సరిచూసుకొని వెళ్లాలని సూచించారు. ఓటింగ్ లో చేయకూడనివి, చేయవలసిన నిబంధనల గురించి వివరించారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. 437 మంది ఓటర్లకు గాను ఎనిమిది రూట్లలో ఎనిమిది బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నారు. అనంతరం రూట్లవారీగా ఎన్నికల సిబ్బంది వారి వాహనాలలో హెూమ్ ఓటింగ్ కొరకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, నోడల్ అధికారులు వెంకటరమణ, సురేష్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని నిర్వహించారు. నవంబర్ 21 ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం.విజయ్ కుమార్ మాట్లాడుతూ అనాదిగా చేపలు మానవుని ఆహారంగా ఉపయోగపడుతున్నాయి. ఇటీవల చేపలకు ఎంతో ప్రాముఖ్యత పెరిగిందన్నారు. చేపలలో పుష్కలంగా ఉండే పోషక విలువలు, చేపలను మాంసం గుడ్లు మొదలగు వాటితో పోల్చినప్పుడు చేపలలో అయోడిన్ ఎక్కువగా ఉంటుందన్నారు. చేపలలో ఒమేగా త్రీ హెచ్యురేటెడ్ కొవ్వు ఆమ్లాలు ఉంటాయన్నారు. ఇవి మానవులలోని రక్తంలో గల కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయి చేపలు మానవులలో రక్తపోటు తగ్గించి హృదయ వ్యాధులను తగ్గిస్తాయి చేపలలో గల కొన్ని రకాల కొవ్వు ఆమ్లాలు మానవులలోని మూత్రపిండా వ్యాధులను తగ్గిస్తాయన్నారు. చేపల ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం మూడో స్థానంలో కొనసాగుతుంది. జంతుశాస్త్ర అధ్యాపకులు తృతీయ సంవత్సర విద్యార్థినులకు ఉపన్యాస పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను కళాశాల ప్రిన్సిపల్ బహుకరించారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులు శివప్రసాద్, వెంకటరమణమూర్తి, నసీం భాను, శ్రీలత, ఆసియా బేగం, వర్ధిని ప్రియా నాగలింగం పాల్గొన్నారు.

**Format C-1**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **KASIREDDY NARAYAN REDDY**
**H.No. 3-21, Khanapur Villiage, Thalakondapalli Mandal, Ranga Reddy District – 509321,Telangana**
Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**
Name of Election: **LEGISLATIVE ASSEMBLY**
*Name of Constituency: **83 - KALWAKURTHY**

**I KASIREDDY NARAYAN REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XXIV Addl. Metropolitan Magistrate, Rachakonda | Filed a final report before the Hon'ble Metropolitan Session Court for Trails of SCs & STs Cases cum VII additional District & Sessions Judge Cyberabad. | Pending | 420 r/w, 34 IPC. Sec.3(1) (r) (s) SC ST POA Act, 2015. Allegation of cheating and abusing on the name of cast. However, the result given as false in final report vide No.66/C1/RK/2021, dated 28.05.2021. C.A.No.11779 of 2021 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- KASIREDDY NARAYAN REDDY**
(83) - KALWAKURTHY, (INC) Candidate.

## కౌకుంట్లలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీ. మధుసూదన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అరవింద్ రెడ్డి, కౌకుంట్ల మండల ఓబిసి అధ్యక్షులు ఆంజనేయులు, నరసింహారెడ్డి, వై.శ్రీనివాస్ రెడ్డి ,బడుగుల విష్ణువర్ధన్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరేష్, పాల బడ్డు,వడ్ల సూరి,ప్రభు, మహేశ్ ,మన్నెపు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,మరియు కౌకుంట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు, మంగళవారం నాడు మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో వనపర్తి నియోజకవర్గానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విజయం కోసం గ్రామ సర్పంచ్ వార్త ఏ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ యొక్క గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు, వారు మోడల్ ఈవీఎం డబ్బాను పట్టుకొని ఇంటింటికి వెళ్లి తమ అభ్యర్థి యొక్క కారు గుర్తు రెండో నెంబర్ కి ఓటు వేయాలని చూపిస్తూ ప్రజలకు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి మళ్లీ వస్తే చేయబోయే అభివృద్ధి , మహిళకు ఇవ్వబోయే పథకాలు, ప్రజలకు, రైతులకు చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు , వెంకటేశు, పర్వతాలు, కార్తీక్ రెడ్డి, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## యువత కీలకంగా వ్యవహరించాలి : స్వరణ్ రెడి



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గంలో బీఆరెస్ పార్టీ అభ్యర్థి ఎంఎల్ఏ లక్ష్మారెడ్డి గెలుపు కోసం యువ నాయకులు కీలకంగా వ్యవహరించాలి అని లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం నవాబ్‌పేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆరెస్ యువత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత తొమ్మిది సంవత్సరాల పాటు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎంఎల్ఏ లక్ష్మారెడ్డి గెలుపు కోసం తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను నమ్మవద్దని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షుడు మెండె శ్రీనివాస్ ప్రకాష్ జైపాల్ రెడ్డి మాడెమోని శివ యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ఆల మంజుల



**మూసాపేట్ మేజర్ న్యూస్:** మండలంలోని చక్రాపూర్ గ్రామంలో మంగళవారం దేవరకద్ర నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల ఇంటింటి ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్లి పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు నియోజకవర్గ ఇంత అభివృద్ధి చెందింది అంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండటం వల్ల అందులో మన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కృషి వల్ల అభివృద్ధి చెందిందని అన్నారు మరొకసారి ఎమ్మెల్యేకు ఆల వెంకటేశ్వర్ రెడ్డిని ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు మీరు ఆదరించండి మీకు అండగా ఉండి అభివృద్ధి చేస్తామని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శైలజ మాజీ సర్పంచ్ రఘురాములు గ్రామ అధ్యక్షులు గంటల సాయన్న యువత అధ్యక్షులు శేఖర్ గౌడ్, యాదయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి హనుమత్ నాయక్ కుర్వ సాయన్న, గోపాల్ గౌడ్, నాగన్న, గజ్జల యాదయ్య ,ఇతరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తాం - ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత తీసుకుంటా**
**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి**





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి, చౌదర్‌పల్లి, మాదాయిపల్లి, ఇస్రాయపల్లి, వెల్జాల్ గ్రామాలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆరు గ్యారెంటీ లపై గడపగడపకు నిర్వహించిన ప్రచారంలో అడుగడుగున ప్రజలు కసిరెడ్డి నారాయణరెడ్డి కి బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే ఉచిత కరెంటు, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదల ఇండ్లల్లో వెలుగులు నింపిన పార్టీ కాంగ్రెస్ అనీ కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,పిసిసి సభ్యులు అయిల్ శ్రీనివాస్ గౌడ్‌లు పెర్కొన్నారు, కల్వకుర్తి రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే నా ధ్యేయంమనీ, విద్యార్థుల భవిష్యత్తును,విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికి ఉచితంగా ఆర్టీసీ బస్సు సర్వీసు ఉంటుందని,18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 25 వందలు, వంట గ్యాస్ సిలిండర్ 5 వందలకే అందజేస్తామన్నారు. ప్రతి ఇంటికి గృహాజ్యోతి కింద 2 వందల యూనిట్లు ఉచితంగా కరెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు 5 లక్షలు అందిస్తూ గిరిజనులకు దళితులకు 6లక్షలు ఇస్తామన్నారు, రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం కౌలు రైతులకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూవ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల రూ"లు విద్యా భరోసా కార్డు ఇస్తాదన్నారు, చేయూత కింద వృద్దులకు 4వేలు నెలవారీ పింఛన్, ప్రతి ఒక్కరికి10 లక్షల ఆరోగ్యశ్రీ భీమా అందజేస్తుందన్నారు. ప్రజలకు చేరువయ్యే విదంగా కాంగ్రెస్స పార్టీ మేనిపేస్టులో పథకాలను చేకూర్చిందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత తీసుకుంటానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టిపి కల్వకుర్తి ఇన్చార్జ్ అర్జున్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుజ్జుల మహేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# హెూరా హెూరీగా ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

**- తగ్గేదే లేదు అంటున్న బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి - గెలుపు మాదే అంటున్న కాంగ్రెస్ అభ్యర్థి అనిరుద్ రెడ్డి**





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయం రోజురోజుకు దగ్గరకు వస్తున్న సమయంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తూ గెలుపు మాదే నంటే మాదే అంటూ ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నారు మంగళవారం మిడ్జిల్ మండల కేంద్రంతో పాటు 24 గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నీ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓవైపు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పార్టీ శ్రేణులు ప్రచారం చేస్తుండగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పార్టీ శ్రేణులు 6 గ్యారెంటీ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్తామని అన్ని వర్గాల ప్రజలకు పథకాలను తప్పకుండా అందేలా చేస్తామని చేయి గుర్తుకు ఓటు వేసి జనంపల్లి అనిరుద్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఈసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావాలని ప్రజలతో అన్నారు రెండు పార్టీల ప్రచారం జోరును చూస్తుంటే ఓటర్లకు ఎటు ఓటు వేయాలో తలలు పట్టుకుంటున్నారు ఒకవైపు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కొంతమంది ప్రజలు సద్వినియోగం చేసుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవశ్యతను గుర్తించి తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీకి ప్రతిఫలంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా ఓటు వేసి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్నారు ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమ ఫలాలు : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి



**మాగనూర్ మేజర్ న్యూస్..** గడిచిన కొన్ని సంవత్సరంలో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఎలాంటి అభివృద్ధి జరుగలేదని మక్తల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని వర్కూర్, నేరడగం, ఉజ్జెల్లి, బైరంపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఇక్కడ రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే మక్తల్ అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. గెలిచిన వెంటనే వర్కూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని ప్రజలకు వాగ్దానం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని అంశాలు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లు కోరారు. ఆయా గ్రామాలలో వివిధ పార్టీల నుంచి నాయకులు యువకులు ఎమ్మెల్యే అభ్యర్థి వాకిడి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండులు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ , బాలకృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి ,లక్ష్మారెడ్డి ,సిద్ధార్థ రెడ్డి, శివరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తిమ్మప్ప అనిల్ కుమార్ రెడ్డి, ఆయా గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుపై యువతకు అవగాహన అవసరం - నోడల్ అధికారి రామ రామేశ్వర్ రెడ్డి




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ బాలికల కళాశాల లోని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా యువతి యువకులకు నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను అనే దానిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ఎస్‌వీఈఈ పీనోడల్ ఆఫీసర్ రామ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి దిశగా కృషి చేస్తున్నారని, దేశం అభివృద్ధి చెందాలి అంటే యువత రాజకీయాల వైపు రావాలి దాని ద్వారా దేశం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అరుణ, డీహేచ్ఈడబ్ల్యూ ఉద్యోగ సిబ్బంది వాణి, సుమ, సలోమి, డీసీ పీయూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుంది

### - మాజీ ఎంపీ మందా జగన్నాథం



**ఇటిక్యాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మందజగన్నాథం మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని ఉద్యమకారులని మోసం చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమనిఅన్నారు. మరియు అలంపూర్ నియోజకవర్గం పెత్తందారుల చేతిలోనడుస్తుందన్నారు. ఇప్పుడు జరిగే అసెంబ్లీ ఎన్నికలు అహంకారానికి ఆత్మగౌరవానికి జరిగే ఎన్నికలని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ కు అలంపూర్ పై పూర్తి అవగాహన ఉంది అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీసీనియర్ నాయకులకు గౌరవం లేదని అందుకే పార్టీని వీడిననారు. ఇలాగే పెద్ద ఎత్తున రైతులకు మహిళలకు మేలు చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పథకాలు ఉంటాయని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో మంద శ్రీనాథ్. ఎర్రవల్లి సర్పంచు రవి మండల అధ్యక్షులు పుటాన్ దొడ్డి వెంకటేష్. మద్దిలేటి. అంజి సాగర్. వెంకటేష్. మరియు కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన సదస్సు



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్:** యన్ .యస్. యస్ అధికారుల అధ్వర్యంలో ప్రభుత్వ యం.వి .యస్ కళాశాలలో ఓటు హక్కు పై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్.నాగేంద్ర స్వామీ హాజరై ప్రసంగించారు. డా నాగేంద్ర మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఒక వజ్రయుదం లాంటిదని ప్రతి ఒక్కరూ నీతిగా, నిజాయితీగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ, యన్.యస్.యస్ వల%శీ%టీర్స్ చదువుతో పాటు సమాజంలో పాల్గొని సామజిక సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజలను తమ ఓటు హక్కు పై చైతన్య వంతులుగా తీర్చిదిద్దాలని, స్లొగన్స్‌ను విద్యార్థుల చేత చదిపించి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి, రిటైర్డ్ ఈ. డి.నాగేంద్ర స్వామీ, రిటైర్డ్ ఆర్ డీ వో బాలయ్య, రిటైర్డ్ డి డి రమేష్ చందు, యన్ యస్ యస్ అధికారులు రాఘవేంద్ర రెడ్డి, స్వరూప, నిరంజన్ గౌడ్, కధర్ వలీ, అధ్యాపకులు సతిస్ రెడ్డి, శివప్రసాద్ యన్.యస్.యస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## పియులో క్రాస్ కంట్రీ స్త్రీ, పురుషుల జట్ల ఎంపిక



**మహబూబ్‌నగర్ పి యు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటిలో అల్ ఇండియా, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్న మెంట్ కు పాలమూరు యూనివర్సిటి క్రాస్ కంట్రీ స్త్రీల మరియు పురుషుల జట్లను మంగళవారం ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ పిడి డా వి శ్రీనివాసులు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు నాందేడ్ యూనివర్సిటీ, మహారాష్ట్రలో నిర్వహించే సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారు. కార్యక్రమంలో అథ్లెటిక్ కోచ్ సునీల్, పిడి సత్య భాస్కర్ రెడ్డి, పిడి శ్రీను వాసులు, శ్వేత, గాలన్న డా అర్జున్ ,ఈశ్వర్లు వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గోన్నారు.

## తలుపునూర్ గ్రామం వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని తలుపునూర్ గ్రామంలో బి ఎస్ పి పార్టీ కార్యకర్తలు కల్మూరు చిన్న కుర్మయ్య, పెద్దగాల రాములు, పెద్దగల సుల్తాన్ ,కేతపల్లి మధు, బోడరాజు బాలరాజు, కుంటి బంగారయ్య బోడ కలుమూరు చెన్నయ్య బోడ యాదగిరి కేతపల్లి నడిపి లక్ష్మయ్య తదితరులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌండ్ల నరసింహ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతపల్లి తిరుపతయ్య కురుమతి రెడ్డి సత్యశీల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీలకు గ్యారంటీ లేదు : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** రంగాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సింగిరెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం జన సంద్రంలో మంగళ హారతులతో ఆటపాటలతో స్వాగతం పలికారు గ్రామాలలో మహిళలు స్థానిక సమస్యలపై అడగగారు ఆయన మాట్లాడుతూ కట్టిన రైసుమిల్లును అమ్మి, మంచి న్యాయవాదిగా ఉండి హైకోర్టు జడ్జి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణ కోసం జెండా పట్టి ఉద్యమం చేశాను. 2014 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినా సిఎం కేసిఆర్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా అవకాశం ఇచ్చారు. ఓడిపోయినా కేసీఆర్ ఇచ్చిన అవకాశంతో మంచి పనులు చేయడంతో వనపర్తి చరిత్ర లోనే భారీ మెజారిటీ ని వనపర్తి ప్రజలు అందిస్తే.. ముఖ్యమంత్రి నన్ను వ్యవసాయ శాఖ మంత్రిని చేసారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అడుగుతున్న కాంగ్రెస్ కు 5 రాష్ట్రాల్లో అధికారం ఉంది కదా అక్కడ ఎందుకు చేయలేదు ? తెలంగాణలో ఎట్లా సాధ్యం అవుతుంది ప్రజలను మోసం చేయడానికి చెబుతున్న మోసపు మాటలు ప్రజలు గ్రహించాలి. పెబ్బేరు మండలంలో రంగాపురం, రాంపురం, రామమ్మ పేట, శాఖపూర్, తోమాలపల్లి గ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంత్రి వెంట జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, జెడ్పిటిసి పద్మ వెంకటేష్, వైస్ ఎంపిపి బాలచంద్రారెడ్డి, సర్పంచులు గట్టయ్య, బసవరాజు, ఆశన్న, అరుణ,ఉన్నారు, వనపర్తి నియోజకవర్గం అభ్యర్థి సింగిరెడ్డి భారీ మెజార్టీతో గెలిపిద్దామని వైస్ ఎంపీపీ బాలచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్ కృష్ణారెడ్డి, వాసుదేవారెడ్డి, గ్రామ అధ్యక్షులు కావలి వెంకటస్వామి, సర్పంచ్ గట్టయ్య, ఎంపీటీసీ రామచంద్రమ్మ గోవింద్,ఉప సర్పంచ్ చంద్రకళ బుచ్చన్న, వేణుగోపాల్ రెడ్డి, మిద్దె రాములు, పెద్దింటి సంజీవులు, మాజీ వార్డ్ నెంబర్లు,పెండెం రాములు, మన్యం, బంగారం, సోలాపురం బీసన్న, కృష్ణ,సోషల్ మీడియా కన్వీనర్ కర్ణాకర్, బండమీది రాముడు, మండ్లా నరేష్, బండమీది చెన్నయ్య, తెలుగు బాలరాజు, మాండ్ల కృష్ణయ్య, శంకర్,దిలీప్, హనుమంతు,చెన్న రాయుడు, విక్రమ్, బొజ్జన్న, ఆంజనేయులు, కురుమన్న, సాయమ్మ, అనిల్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు గెలుపు పై అనుమానం కలిగింది

### - సహనం కోల్పోయి మాట్లాడుతున్నాడు - ప్రొఫెసర్ కోదండరాం

**నాగర్‌కర్నూల్/బిజినాపల్లి /మేజర్‌న్యూస్:** కెసిఆర్‌కు గెలుపు పై అనుమానం వచ్చిందని అందుకే సహనం కోల్పోయి మాట్లాడుతున్నాడని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి సభలో పాల్గొని ఆయన మాట్లాడారు కేటీఆర్ తెలంగాణ ప్రజలకు తప్పుడు లెక్కలు చెబుతూ మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు తెలంగాణలో 1,60,000 ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు లెక్కలు చెబుతున్నాడని గత తొమ్మిదిసంవత్సరాల కాలంలో 81 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ అయ్యాయని నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటే వారి ఉసురు పోసుకుని పోతారని అన్నారు కాంగ్రెస్ పార్టీ పాలనలోకి వస్తే కరెంటు రాదని శుద్ధ అబద్ధం చెప్తున్నారని రాష్ట్రం 24 గంటలు కరెంటు కొంటున్నారు కానీ 10 గంటల కరెంటు మాత్రమే రైతులకు అందుబాటులో ఉందని మిగతా 14 గంటల కరెంటు ఎక్కడ పోతుందని ఆయన ప్రశ్నించారు రాష్ట్రంలో ధరణి పోర్టల్ రాకముందు 30 వేల సమస్యలు ఉంటే అవి ఇప్పుడు ధరణి వచ్చాక 20 లక్షలు తయారయ్యాయి అన్నారు మన నాయకుడు బస్మాసులను వలె ఉన్నారని ఆయన ఎద్దెవ చేశారుధరణి స్థానంలో కొత్త రెవెన్యూ చట్టం తెస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తాను 40 సంవత్సరాలు రాజకీయం చేశానని ఈ 40 సంవత్సరంలో చరిత్రలో ఎలాంటి అవినీతికి పాల్పడకుండా రాజకీయం చేశానని కానీ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నల్ల మట్టి, ఇసుక, భూమాఫియా,ఇలా ఇంకా ఎన్నెన్నో అవినీతులు చేస్తూ పేరు తెచ్చుకున్నారని అన్నారు వైయస్సార్ హయాంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా ఒరిగిందేమీ లేదని అన్నారు

## బిఆర్ఎస్ పథకాలు చూసి విజయుడిని గెలిపించండి - సీనియర్ నాయకుడు రాజన్న



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి తమ ఓటును బి ఆర్ ఎస్ అభ్యర్థి విజయుడిని గెలిపించాలని అల్లంపూర్ సీనియర్ నాయకుడు రాజన్న, సరాయి నాగరాజులు అన్నారు. మంగళవారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ కాలనీ వడ్ల వీధి తదితర కాలనీలలో విజయుడు తరుపున బి ఆర్ ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలు రైతులు చేతివృత్తుల వారు పేదింటి మహిళలకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ రైతుబంధు రైతు భీమ ఇన్సూరెన్స్, వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు దళితులకు దళిత బంధు, లాంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. పేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూములు ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కే దక్కుతుందని తెలిపారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్తును సరపర చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. రైతుల పంట పొలాలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో ప్రజల బతుకులు బాగుపడాలంటే మళ్ళీ మూడవసారి ముచ్చటగా సీఎం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా వారు నిర్వహించారు. పేద ప్రజలు జీవితాలు బాగుపడాలంటే ఈనెల 30వ తేదీ సీఎం కేసీఆర్ బలపరిచిన అల్లంపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడుని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ రావాలి - ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలానికి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన బీరం హర్షవర్ధన్ రెడ్డి కి లక్ష్మీపల్లి గ్రామ స్టేజ్ దగ్గర నుండి భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన మండల ప్రజలు. మండలం లోని చెల్లేపాడు, అయ్యవారిపల్లి కాలూరు వెల్టూరు చిన్నమారూర్, చిన్నంబావి, లక్ష్మీ పల్లి, గ్రామాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. 98 జీవో గురించి మాట్లాడే నైతిక హక్కు మాజీ నాయకులకు లేదని,98 జీవో గురించి గత నాయకులు నిర్లక్ష్యం చేస్తే 300 పైగా మందికి ఉద్యోగాలు తెచ్చానని దానికి సంబంధించిన ఉత్తర్వులు కలెక్టర్ దగ్గర ఉన్నాయని 19 సంవత్సరాలు అధికారంలో ఉండి చెల్లని జీవోలతో కాలం గడిపారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే సింగోటం-గోపాల్ దిన్నె లింకు కెనాల్ పూర్తి చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించామని,అయ్యావారిపల్లి గ్రామంలో తాగునీటి మరియు విద్యుత్తు సమస్య లేకుండా చేశామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో వారితో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావ్,ఎంపీపీ సోమేశ్వరమ్మ,జడ్పిటిసి వెంకట్రమమ్మ , రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధు, సర్పంచ్ లు గోవింద్ శ్రీధర్ రెడ్డి, ధారసింగ్, ఇంద్రసేనారెడ్డి, చిన్నారెడ్డి, లక్ష్మీపల్లి శ్రీధర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, వడ్ల రాజు, తిరుపాలు, నరసింహ ,రామస్వామి, సుధాకర్ రెడ్డి, దేగ శేఖర్, ఉగ్ర నరసింహ, జె కే నాయుడు ఆయాగ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమీర్ ఖాన్‌కు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డుల పంపిణి విశ్లేషణకు వచ్చిన ఐ ఎన్ టి యు సి నాయకులు అమీర్ ఖాన్ కు మంగళవారం రాజాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. రాజాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డులను ప్రతీ ఇంటికి పంపిణి చేసిన కాంగ్రెస్ శ్రేణులు ఈ సందర్భంగా రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి రిపోర్ట్ ను ఆయన పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత శ్రీనివాస్ నాయక్ , శేఖర్ గౌడ్, మల్లేష్, సీనియర్ నాయకులు గోపినాథ్ నాయక్, యాదయ్య, గడ్డం గోపాల్,నరహరి, శ్యామ్ సుందర్ రెడ్డి, శ్యామ్ బాయి అశోక్ సర్పంచ్ మల్లేపల్లి ధన్ రాజు, నర్సింహా , శివకుమార్ కావలి, జిల్లా సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ )మాసయ్య, లక్ష్మణ్, రతన్ ,బాలుశంకరయ్య, కృష్ణ,శ్రీశైలం, శివకుమార్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కౌకుంట్లలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని రాజోలి, కౌకుంట్ల గ్రామాలలో దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జిఎంఆర్ కు, మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డికి పూల మాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో 30 మంది బిఆర్ఎస్ ను వీడి దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి జిఎంఆర్ మరియు మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు, కార్యకర్తలు, భారీగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అరవింద్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ఆంజనేయులు,మరియు రాజోలి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు,మరియు నాగరాజు యాదవ్, నరేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# దొరల ఆదిపత్యం నుండి పేట నియోజకవర్గాన్ని విముక్తి చేస్తాం!

## - బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగెలి శ్రీనివాస్



**మరికల్ మేజర్ న్యూస్:** నారాయణ పేట నియోజకవర్గంలో బహుజనులే గెలుస్తారని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగెలి శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం మరికల్ గ్రామం లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేట నియోజకవర్గంలో పేదల బ్రతుకులు ఇంకా అత్యంత దారుణమైన పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీకి 50 ఏండ్లు ఓటేసిన పేదల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. ఏం మొఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మళ్ళీ ఓట్లడుగుతుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ కుటుంబ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని విమర్శించారు.బీఎస్పీ కి ఒక్క అవకాశం ఇస్తే పేదల స్థితిగతులు మార్చుతామని,ఏనుగు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో బహుజన బిడ్డను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య,బీఎస్పీ నాయకులు రాజు, అశోక్, వెంకటేష్, తిరుమలేష్,వెంకట్ రాములు,అజయ్, కృష్ణ,రాజు,చందు తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు గ్రామంలో కాంగ్రెస్ ప్రచారం

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పేరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేవరకద్ర జీ. మధుసూదన్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి ప్రజలకు కోరారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, పేరూర్ సర్పంచ్ చమన్, కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, కిషన్ రావు, పేరూరు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ ఇంటింటి ప్రచారం

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి శివ కుమార్ ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు.బహుజన ప్రజలకు సంక్షేమ పథకాలు బహుజనుల అభివృద్ధి చెందాలంటే బీఎస్పీ పార్టీ అధికారంలోకి రావడానికి మనమంతా ఏకం కావాలి అని అన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తన పదవీ ఆరు సంవత్సరాల బాధ్యతలను వదులుకొని బీఎస్పీ పార్టీ లోకి వచ్చి బహుజనుల సంక్షేమం కోసం పని చేస్తానని ముందుకు వచ్చారని తెలిపారు.బహుజనుల కోసం పనిచేసే నాయకుడిని ఎన్నుకొని మనకంటూ ఒక నాయకుడు ఉన్నాడని తెలిసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి రామచంద్రయ్య మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ బక్క బాలయ్య ఉపాధ్యక్షుడు గొరెంక గిరి బీవీఎఫ్ మండల కన్వీనర్ అజయ్ నాయక్ నవిన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్ణిక రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

## - కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి నరేష్

**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణిక రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి నరేష్ తెలిపారు. మంగళవారం మండలంలో ఉన్న కేశవా పూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ సింగ్ ,చిన్నవాడన్న, రామకృష్ణ, రవీందర్ , మైబు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలికుటుంబాని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి

**కొత్తకోట.మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని దండుగడ్డ కాలనీకి చెందిన మాజీ వార్డు మెంబర్ ముంత బాలకొండయ్య యాదవ్ భార్య ముంత నాగమనెమ్మ సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించినది. మంగళవారం విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి మృతదేహం పై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. వారి వెంట యాదయ్య సాగర్, బాలయ్య, కిషన్ నాయక్, కొండన్న, వెంకటయ్య, గోకరయ్య, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పేద ప్రజలకు భరోసా : జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు, చేగుంట సర్పంచ్ వై.శివప్ప



**కృష్ణ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఒక భరోసా అన్ని జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు, చేగుంట సర్పంచ్ వై.శివప్ప అన్నారు. మంగళవారం బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రాంమోహన్ రెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని చేగుంట గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై.శివప్ప, ఎంపిటిసి శారద నాగప్ప, నాగిరెడ్డిగౌడ, లింగప్ప, పూజారి మారెప్ప, టి.శివ, శేకప్ప, శారన్న, ఒల్గి సాబన్న, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోండి

## - అల్లంపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ప్రజలు తమ ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోవాలని అలంపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. మంగళవారం రోజు అల్లంపూర్ లోని గాంధీ విగ్రహం దగ్గర చైతన్య ప్రచార రథం తో మున్సిపాలిటీ వార్డుల యందు ఓటు హక్కు గురించి చైతన్యపరిచి ఓటును నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. తమ విలువైన ఓటు హక్కును వృధా చేయకుండా నిజాయితీపరులైన అభ్యర్థులకు ఓటును వేసి సమ సమాజం అభివృద్ధి చెందే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ అహ్మద్ షరీఫ్ నారాయణ వార్డ్ ఆఫీసర్లు ఆంజనేయులు రామకృష్ణ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్డు షో జయప్రదం చేయండి

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి

**మాగనూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 23న మక్తల్ లో జరిగే రోడ్ షో కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ పాల్గొంటున్నారని ఆ యొక్క రోడ్ షో కార్యక్రమానికి మాగనూరు మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలిరాగాలని మాగనూరు మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మక్తల్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 23న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి తారక రామారావు మక్తల్ రోడ్ షోలో పాల్గొని మాట్లాడుతారని కావున మాగనూరు మండలం లోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు ఈ సమావేశంలో మాగనూరు కృష్ణ మండలాల అబ్జర్వర్ లక్ష్మి కాంత్‌గౌడ్, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి, సర్పంచులు రాజు, నర్సింలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు బ్యాలెట్ నమూనా ప్రచారం

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ బ్యాలెట్ నమూనా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్, గాండ్ల బాచి, తుమ్మల శేఖర్ రెడ్డి, మరియు కౌకుంట్ల బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# కర్నిలో కాంగ్రెస్ ప్రచారం చేసిన నాయకులు

**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని కర్ని గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మక్తల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరికి మద్దతుగా కర్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈద భీమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ చేయబోయే అభివృద్ధి పనులు ఆరు గ్యారంటీలు గురించి వివరిస్తూ మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరికి చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని. ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సతీమణి పెద్ద మునగాలచేడు సర్పంచ్ విజయలక్ష్మి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాచాల, పొన్నకల్, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని కందూర్ పెద్దవాగులో చెక్ డ్యాంలు నిర్మించి కృష్ణ నీటిని వాగులో పారించి వాగు పరిసర గ్రామాలైన కందూరు, పొన్నకల్, పెద్ద మునగాలచేడు, గౌరిదేవిపల్లి, గుడిబండ, శాఖాపూర్, బలిజపల్లి, కన్మనూర్, వర్నే, ముత్యాలంపల్లి, గ్రామాలలోని చెరువులను నింపి సాగునీటిని అందించారని గుర్తు చేశారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి ఆలన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, సర్పంచ్ కల్పన విజయ్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, మమత, జిల్లా పరిషత్ మాజీ సభ్యులు మహమూద్, నాయకులు చక్రపాణి రెడ్డి, రవీందర్ రెడ్డి, రఫీ, సత్య రెడ్డి, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు



**రాజోలి, మేజర్ న్యూస్:** ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడుని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ జడ్పీటీసి వడ్డేపల్లి శ్రీనివాసులు కోరారు. మంగళవారం సాయంత్రం ప్రచారంలో భాగంగా తూర్పు గార్లపాడులో ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు, శ్రీనివాసులుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విజయుడు మాట్లాడుతూ..ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజలు పడుతున్న బాధలు తనకు తెలుసని, వారికి అండగా ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అజయ్, మాజీ సర్పంచ్ రత్నరెడ్డి, కోదండరాం రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వడ్డేపల్లి అజయ్, రాజశేఖర్ రెడ్డి, మహేష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజన్న, రాజు, చిన్నయ్య బజారన్న తదితరులు పాల్గొన్నారు.

# కున్సీలో బిజెపి ప్రచారం

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సీ గ్రామంలో మక్తల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి కి మద్దతుగా మండల ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప అధ్వర్యంలో మంగళవారం గ్రామంలో జోరుగా ఇంటింటి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులకు బిజెపి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,మేనిఫెస్టో లో పేర్కొన్న అంశాలు క్షుణ్ణంగా వివరిస్తూ ఈనెల 30 నా జరగబోయే ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో జలంధర్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తనయుడు హన్మంతు, ఉప సర్పంచ్ మణెమ్మ బాలరాజ్, వార్డు సభ్యులు అశోక్ గౌడ్,మహదేవప్ప, సిద్దలింగారెడ్డి,మధుశ్రీ, బూత్ అధ్యక్షులు సుగురెడ్డి,శరణప్ప,శివశేట్టి, మహాదేవ్,సబుగౌడ్,శరణ్ గౌడ్, నల్లే సాయిబన్న, సుగురప్ప,జనార్దన్ గౌడ్, నర్సన్ గౌడ్,ఈడ్గి మహాదేవ్, వర్కుర్ సాయిబన్న, పింగళి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా జాగో తెలంగాణ బస్సు యాత్ర

**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** తెలంగాణలో అవినీతి ఆర్థిక దోపిడీ, రాజకీయాలను వదిలేద్దాం, మత విద్వేష విభజన నియంతృత్వ పాలనతో ఆదాని, అంబానీలకు సేవ చేస్తున్న వారిని ఓడిద్దాం. ఈ సందర్భంగా ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా చెప్పిన వాగ్దానాన్ని ఒప్పుకొంటు పోయింది తప్ప, రైతులకు ఎటువంటి లాభం లేకుండా పోయింది. ఆ విషయాలను రైతులకు సృజనాత్మకంగా తెలియజేయడానికి ఈ బస్సు యాత్ర బయలుదేరింది. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి కూడా దేశ రైతంగానికి మోసం చేసి వాళ్లకు ఎలాంటి అప్పులు ఇవ్వకుండా మేము చేస్తున్నామని ప్రచారం చేస్తూ, లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఏలాంటి నిర్మాణాత్మకంగా పనులు చేపట్టకుండా, బిఆర్ఎస్, బిజెపి, రెండు కూడా రైతాంగానికి, నిరుద్యోగులకు, కార్మిక వర్గానికి ,యావత్ ప్రజానీకానికి దోపిడీ చేస్తూ ఉందని సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం కృష్ణ, జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వెంకటేష్ డివిజన్ నాయకులు కొండారెడ్డి, సాంబశివుడు, జేఎస్ దేవదానం ,ఆర్ఆర్ మన్యం తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తుడికి 11 సంవత్సరాలు జైలు శిక్ష



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కొత్తలాబాదుకు చెందిన వడ్డె బాలకిష్టప్పకు 11 సంవత్సరాలు జైలు శిక్ష 2000 రూపాయలు జరిమానా కోర్టు విధించిందని ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మంగళవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మూడు సంవత్సరాల క్రితం 4-10-2020 సాయంత్రం 5-30 గంటల సమయంలో నేరస్తుడు మద్యం తాగిన మత్తులో తన భార్యని తన అమ్మను కొడుతుండగా హ న్మ మ్మ వరుసకు పెద్దమ్మ వచ్చి వారిని ఎందుకు కొడుతున్నావు అని నేరస్థుడిని అడగగా ఆమెకి ని దొబ్బడంతో తలకు రాయి తగిలి అక్కడికక్కడే చనిపోయిందని తెలియజేశారు. అదేవిధంగా పాలమూరు రూలర్ సీఐ మహేశ్వరరావు, ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి నిందితునికి రిమాండ్ తరలించడం జరిగిందని తెలియజేశారు. కేసు ట్రయల్ అనంతరం శిక్ష పడిందని కోర్ట్ కానిస్టేబుల్ జే.శేఖర్ తెలియజేశారని ఎస్ఐ తెలిపారు.

## రేవంత్ సభకు తరలిన మండల కాంగ్రెస్ శ్రేణులు



**వంగూరు మేజర్‌న్యూస్:** రేవంత్ రెడ్డి సభకు మంగళవారం మండల కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఎన్నికల సందర్భంగా అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ తరపున నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా మండలం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున వాహనాలలో తరలి వెళ్లారు. ఈ ప్రాంత వాసి అయిన రేవంత్ రెడ్డి ప్రసంగించే ప్రసంగాన్ని వినడానికి ఆసక్తి చూపుతూ బహిరంగ సభకు తరలి వెళ్లారు.

## ఈనెల 23న మక్తల్‌కు కేటీఆర్ రాక



**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గానికి ఈ నెల 23 గురువారం తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు విచ్చే యిచ్చున్నట్లు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటలకు రోడ్ షో కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచ్లు వై.శివప్ప, రామకృష్ణ ధని, ప్రధానకార్యదర్శి మోనేష్,కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాదర్, బిఆర్ఎస్ నాయకులు బి.మహాదేవ్, బి.సురేష్, నాగేంద్ర, బి.రెడ్డి, సంతోష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.50లక్షలు పట్టివేత

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని లాల్ కోట చౌరస్తాలో ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. మంగళవారం పోలీస్ తనిఖీ లో భాగంగా వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన వెంగల్ రెడ్డి కు చెందిన 2 లక్షల 50 వేలకు సరైన పత్రాలు చూపకపోవ డంతో అట్టి నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రముఖ సామాజికవేత్త



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జాంగిర్ దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జాంగిర్ తో పాటు పదిమంది కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు నంద్యాల ఖాదర్, డాక్టర్ నిసార్, డాక్టర్ చాంద్, కరీం, తాహెర్, కరీం, హుస్సేన్, బాల గోవర్ధన్, తిరుపతి ,గొల్ల శాంతి, సలాం షబ్బీర్ అలీ, వడ్లసూరి, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే కెసిఆర్‌ను ఇంటికి పంపాలి

### - కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ మంద జగన్నాథం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే కెసిఆర్ ను ఇంటికి సగనంపాలని కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ మంద జగన్నాథం తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ప్రచారంలో పర్యటించిన కేసీఆర్ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నేనే పూర్తి చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం సరికాదని, కాంగ్రెస్ హయాంలోనే 70% పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు, అక్కడక్కడ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తి చేసి 36వేల ఎకరాలకు సాగునీరు అందించి, 95 వేల ఎకరాలకు సాగునీరు అందించానని అబద్ధపు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు, హడావుడిగా కాలేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి మేడిగడ్డ వద్ద పిల్లర్ వంగడం నాణ్యత లోకమేనని మండిపడ్డారు, ఒక లక్ష 35 వేల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని మండిపడ్డారు, కమిషన్లకు ఆంధ్ర కాంట్రాక్టర్లకు ప్రాజెక్టులు కట్టబెట్టి తెలంగాణ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు, కాంగ్రెస్ హయాంలో చేసిన శ్రీశైలం, నాగార్జునసాగర్, అనేక ప్రాజెక్టులు ఏ ఒక్కటైనా ఇప్పటివరకు చుక్క నీరు లీకేజ్ అయిందా అని పేర్కొన్నారు, ధరణి పోర్టల్ తో లక్షల అవినీతి జరిగిందని, పేదలకు అన్యాయం జరిగిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు మేలు చేసే విధంగా ధరణి పోర్టల్ సవరణ చేస్తామన్నారు, ఏ ఒక్కనాడు కూడా పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ధరణి తీసేస్తానని చెప్పలేదన్నారు, రైతులకు అది చేస్తా ఇది చేస్తానన్న కేసీఆర్ నట్టేట ముంచారన్నారు, రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి 30% కూడా రుణమాఫీ చేయలేదన్నారు, దళిత బంధు ఎంతమందికి ఇచ్చారో చెప్పాలన్నారు, గతంలో ఉన్న ముఖ్యమంత్రులు ఉదయాన్నే పేద ప్రజలకు కొంత సమయం ఇచ్చిన తర్వాతనే వేరే పనులకు అవకాశం కల్పించే వారన్నారు, కెసిఆర్ ప్రభుత్వంలో రాజరిక పాలన కొనసాగిస్తున్నారని, కనీసం మంత్రులకు ఎమ్మెల్యేలకు, ముఖ్య నాయకులకు కూడా అవకాశం ఇవ్వకపోవడంపై మండిపడ్డారు, ఈ అరాచక రాజకీయ పాలన చేస్తున్న కెసిఆర్ కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు, రాజ్యాంగానికి విలువలు లేకుండా అప్రజాస్వామ్యంగా నియంతంగా పాలన కెసిఆర్ చేస్తున్నారని ఆరోపించారు, సోనియా గాంధీ గుండెను రెండుగా చేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకే కెసిఆర్ ద్రోహం చేశారని గుర్తు చేశారు, అవినీతి కరమైన ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు, ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, అబ్జర్వర్ అమర్ ఖాన్ పూరే, నాయకులు ఆనంద్ కుమార్, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, పుస్తకాల రాహుల్, జమ్మల శ్రీకాంత్, సంతు యాదవ్, తదితరులు ఉన్నారు.

## నేడు మక్తల్‌కు ఈటల రాజేందర్ రాక



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలే ఊపిరిగా ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం 40 ఏళ్లుగా పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఎన్నో పార్టీలకు అవకాశం ఇచ్చారు ఈ ఎన్నికల్లో బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వాలని మక్తల్ మాజీ ఎంపీపీ భాజపా రాష్ట్ర నాయకులు కొండయ్య, కర్ణాటక రాష్ట్రం కోలార్ లోక్సభ సభ్యులు మునిస్వామి విజ్ఞప్తి చేశారు. ఈనెల 22న ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఎన్నికల కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఈటెల రాజేందర్ మక్తల్ రానున్నట్లు తెలిపారు. 22న ఉదయం 9 గంటలకు మక్తల్ లో ఈటల రాజేందర్ భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ సభకు నియోజకవర్గ నుండి పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రోజు సాయంత్రం మక్తల్ పట్టణంలో ఈటెల రాజేందర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణలో డబులింజన్ సర్కార్ ఏర్పడబోతుందని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని అందుకు మక్తల్ లో బిజెపి అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్ ,నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవరింటి నరసింహారెడ్డి ,పట్టణ బిజెపి అధ్యక్షుడు బి. రాజశేఖర్ రెడ్డి, నాయకులు బాల్చేడ్ మల్లికార్జున్,కే .సోమశేఖర్ గౌడ్, చిట్యాల లక్ష్మణ్, ప్రతాపరెడ్డి,నెంబర్ రాములు, సత్య శ్రీను ,రాజా గౌడ్ ,రాములు ,రాజశేఖర్, కుర్వ లింగం తదితరులు పాల్గొన్నారు.

## నిత్య సోదకులకే విద్య సాధకుడిగా ఎదుగుతారు

### - నాగవరం దగ్గర ఉన్న ఫంక్షన్ హాల్లో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** నిత్య సోదకులకే విద్య సాదకుడిగా ఎదుగుతారని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగవరం దగ్గర ఉన్న ఫంక్షన్ హాల్లో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి పాల్గొన్ని ప్రసంగించారు. రేపటి మన ప్రాంతపు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. అన్ని వనరులు ఉండి కూడా 10 ఏండ్ల కింద వరకు చాలా కష్టాలు ఎదురుకున్న సందర్భంగా మారాయన్నారు. దుఃఖం, వేదన మీద వచ్చిన పాటలు మనసు బాధను గుర్తుకువస్తాయన్నారు. కడుపు నిండితే చాలు అనుకునే స్థితి నుండి గడిచిన 10 ఏండ్లలో సౌకర్యవంతమైన జీవితం వరకు వచ్చిందన్నారు. వనపర్తిలో ఎన్నో విద్య సంస్థలను తీసుకుని రావడం జరిగిందని ఆయన తెలిపారు. సమైక్య రాష్టంలో రెండు లిఫ్టలను ఆ రోజుల్లో రావుల చంద్రశేఖర్ రెడ్డి తీసుకుని రావడం ఆ రోజుల్లో చాలా హర్షించదగ్గ విషయమ న్నారు.ప్రజల అభివృద్ధి చేయాలనే తపనతో పరుగులు పెడుతున్న సమయంలో కొందర్ని చూడలేక పోవచ్చు అంతే తప్ప వేరే ఉద్దేశ్యం కాదు తప్పుగా అనుకోవద్దన్నారు. అపజయాన్ని ఎదురుకున్న వాడే విజయాన్ని వరించగలరని ఆయన చెప్పారు. విద్యావంతులు, మేధావులు మాట్లాడే మాటలు కూడా కొన్ని సందర్భాలు ఆలోచింప జేసేలా ఉంటాయన్నారు. వనపర్తి నియోజకవర్గంలో సూరవరం ప్రతాప్ రెడ్డి నుండి మొదలుకుని నేటి వరకు పని చేసిన ఎమ్మెల్యేలు విద్యావంతు లన్నారు. విభజన చట్టంలోని అంశాలను అమలు పరిచిన పార్టీ బిఆర్ఎస్ అని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. ఉమ్మడి రాష్టంలో తెలంగాణ విభజన జరిగితే ఎం జరుగుతుంది అనే అంశం పై దాదాపు రెండు గంటల సేపు మాట్లాడడం జరిగిందని ఆయన చెప్పారు. అప్పుడు మాట్లాడిన మాటలన్నీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత చాలా వరకు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కండ్ల ముందు చేపట్టిందన్నారు. అనుక్షణం ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని చూసి పార్టీలో చేరడం జరిగిందన్నారు. **మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు..** ఖిల్లాఘనపురం నుండి మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో 20 మంది కాంగ్రెస్ యువకులు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో మాజీ రాజ్య సభ సభ్యులు రావులచంద్రశేఖర్ రెడ్డి, జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి

### - దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి



**చిన్నచితకుంట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉంద్యాల ఉంద్యాల తండా అల్లిపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచార ర్యాలీగా వచ్చి, ప్రచార కార్యక్రమంలో భాగంగా భారీగా మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చి దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి,జిఎంఆర్ కు సీతా దయాకర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ గాలులు వీస్తున్నాయని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో జిఎంఆర్ ను గెలిపించాలని సీతమ్మ కోరారు అంతకుముందు ఉద్యాల గ్రామంలో బిఆర్ఎస్ నుంచి పటేల్ వెంకటరెడ్డి గొల్ల వెంకటన్న పటేల్ మహేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సత్యరెడ్డి రంగారెడ్డి తోపాటు 70 మంది కార్యకర్తలు టిఆర్ఎస్ టిడిపి నుంచి ఉంద్యాల తాండ నుంచి బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ పెంటు నాయక్ ఆధ్వర్యంలో రాజు నాయక్ రాము నాయక్ రోజా నాయక్ కిషన్ నాయక్ గడ్డం రాముని నాయక్ కేతావత్ నాయక్ పర్వతమ్మ భాగ్యమ్మతోపాటు 100,మంది కార్యకర్తలు దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది చేరిన వారికి జిఎంఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి సిద్ధార్థ రెడ్డి జైపాల్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ సత్య శివారెడ్డి కేటి నరసింహారెడ్డి మహాదేవ్ గౌడ్ మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్ వెంకటేష్ మల్ రెడ్డి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**గద్వాల మేజర్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోలింగ్ రోజు అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో 71 వేల 419 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 6 5 వేల 719 ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామని అన్నారు. ఇంకా 5700 ఓటరు గుర్తింపు కార్డులు రావలసి ఉందని, ప్రింటింగ్ వారితో సమన్వయం చేసుకున్నామని, వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అపుర్వ్ చౌహాన్, రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, ఎన్నికల సుపరింత్నేన్డేంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షల నిరుద్యోగుల భవిష్యత్తును అందకారం చేసిన బీఆర్ఎస్

### - వనపర్తి బీజేపీ అభ్యర్థి బూజుల అనుజ్ఞారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో లక్షల నిరుద్యోగుల భవిష్యత్తును బీఆర్ఎస్ ప్రభుత్వం అందకారంగా మార్చిందని వనపర్తి బీజేపీ అభ్యర్థి బూజుల అనుజ్ఞారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి మండలంలోని పలు గ్రామాల్లో దండోరా, జనసేన నాయకులు, కార్యకర్తల తో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడు తున్నారన్నారు. తెలంగాణ ఏర్పడితే మా ఉద్యోగాలు మాకు వస్తాయని నమ్మిన యువతకు ఖాళీగా ఉన్న రెండు లక్షల 90 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయలేదన్నారు. వేసిన అర కోరా నోటిఫికేషన్లతో టీఎస్పీఎస్సీ పరీక్షలలో హాజరైన 30 లక్షల నిరుద్యోగుల భవిష్యత్తును అంధకారం చేసి పరీక్ష పేపర్లను లీక్ చేసిన దుర్మార్గ కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే టీఎస్పీఎస్సీ జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తామని బిజెపి పార్టీ హామీ ఇచ్చిందన్నారు. ప్రజలందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలిచి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో జనసేన జిల్లా అధ్యక్షులు ముకుంద నాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు గంధం సుమన్ మాదిగ, బిజెపి నాయకులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, దేవేందర్, సంద వెంకటేష్, కే రాజేష్, గుంటి శివ, ఓం ప్రకాష్, రాఘవేందర్, జైపాల్ తో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటి సీఎం సభకు భారీ బందోబస్తు

### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**కోస్గి, మేజర్ న్యూస్:** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నేడు కోస్గి మండలంలో ముఖ్య మంత్రి కే చంద్రశేఖర్ రావు పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా కోస్గిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 200 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు కే సత్యనారాయణ, వెంకటేశ్వర రావు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలి : తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండ రామ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తుందన్నారు, ప్రాజెక్టుల పేరుతో కోట్ల అవినీతికి పాల్పడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించలేదని మండిపడ్డారు, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు, ధరణిలో అన్ని మోసాలే ఉన్నాయని, ధరణితో లక్షల అవినీతి జరిగిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వ వస్తే ధరణి లో కొత్త మార్పులు చేస్తామన్నారు, కెసిఆర్ కు ఎన్నికలు వస్తే తప్ప ప్రభుత్వానికి నిరుద్యోగులు గుర్తు రాలేదని, ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ చేస్తాం,నిరుద్యోగ భృతి అందిస్తామని కాకమ్మ కబుర్లు చెబుతూ నిరుద్యోగులను మరోసారి మోసం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు, నిరుద్యోగులపై ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్న ఉద్యోగల క్యాలెండర్ ను విడుదల చేసి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం 10 గంటల విద్యుత్ ఇస్తూ 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. 14 గంటల విద్యుత్ ఎక్కడ పోతుంది విద్యుత్ పై వస్తున్న ఆరోపణలకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీలు పేదలకు ఎంతో మేలు చేస్తాయని, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, సమావేశంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ దేవప్ప, నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్,కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్ ,శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, పుస్తకాల రాహుల్, జమ్మల శ్రీకాంత్, జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్, జేఏసీ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగుల జంగయ్య, మహబూబ్ నగర్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మునీర్ ఖాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి : కలెక్టర్

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన 259 పోలింగ్ కేంద్రాల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల స్ట్రాంగ్ రూమ్లో నిర్వహిస్తున్న ఈవీఎం ల కమీషనింగ్ ప్రక్రియను కలెక్టర్ ఉదయ్ కుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బ్యాలెట్ యూనిట్ పై బ్యాలెట్ షీట్‌ను సిద్ధం చేయడానికి సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు మరియు వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించాలని, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరుపై పరిశీలించి, వారికి పూర్తిస్థాయి నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. ఈవీఎంల పనితీరు, బ్యాలెట్ మిషన్ ద్వారా ఓటింగ్ చేసే ఏ విధంగా ఓటింగ్ చూపిస్తుందో వీవీ ప్యాట్ ద్వారా వారికి చూయించాలన్నారు. రెండో విడత రాండ మేజేషన్ ద్వారా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల నెంబర్లను ఆయా కంట్రోల్ యూనిట్ల్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ యంత్రాలని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల నిర్వహణ తదితర అంశాల నిర్వహణపై ఆర్వో ను అడిగి తెలుసుకున్నారు.నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి చంద్రశేఖర్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ అభ్యర్థి రెచ్చగొట్టే వాక్యలు : బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉద్దేశపూర్వకంగానే రెచ్చగొట్టే వాక్యలు చేస్తున్నారని, బిఆర్ఎస్ శ్రేణులు సంయమనం పాటించాని గద్వాల బిఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా గద్వాల ప్రాంతంలో అన్నదమ్ముల్లా, కుటుంబ సభ్యులుగా జీవిస్తున్న ప్రజల మధ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత తిరుపతయ్య కులాల కుంపట్లు పెడుతు అలజడులు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. నిన్న పెద్దపల్లి గ్రామంలో కుటుంబ సభ్యుల మధ్య పాత కక్షలు, కుటుంబ కలహాలతో జరిగిన గొడవని రాజకీయంలోకి లాగడం తగదన్నారు. ఓటమి పాలవుతున్నామని తెలిసి.. గద్వాల ప్రాంతంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రానున్న కాలంలో మరిన్ని దాడులు చేయడం లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని, దీనిపై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. నేను చదువుకున్న వ్యక్తిని అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తొక్కేస్తా.. తొక్కుకుంటా పోతా.. కనపకుండా చేస్తా... వంటి మాటలు మాట్లాడడం దారుణం అన్నారు. జడ్పీ ఛైర్పర్సన్ గా గద్వాల ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారో.. ఎన్ని నిధులు కేటాయించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. టూరిస్ట్ నాయకులు చెబుతున్నట్లు ఎవరు ఎవరిని తొక్కుతారో ఎవరు మూట ముల్ల సర్దుకొని గద్వాల ప్రాంతాన్ని వదిలిపెట్టి వెళ్తారో త్వరలోనే విజ్ఞులైన గద్వాల ప్రజలు ఓటు ద్వారా నిర్ణయిస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థి రెచ్చగొట్టే మాటలతో గద్వాల ప్రాంత వ్యాపారస్తులు భయాందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లు పెట్టి కాంగ్రెస్ సీటు కొనుకున్న వారు గద్వాల ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి రాలేదని, దోచుకునేందుకు.. దాచుకునేందుకు వచ్చారని విమర్శించారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి అభివృద్ధి చేసిన చెస్తున్న వ్యక్తి కావాలో లేక కులాల కుంపట్లు పెడుతూ రెచ్చగొట్టె విధంగా మాట్లాడుతున్న వ్యక్తులు కావాలో విజ్ఞులైన గద్వాల ఓటర్లు నిర్ణయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, రాధాకృష్ణ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

### - ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ అభ్యర్తి వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ నియోజకవర్గంలో ప్రశాంతంగా ఉన్న ప్రజల మధ్య విషపు బీజం నాటి చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి సైతాన్ లను మఖ్తల్ నుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి నిప్పులు చెరిగారు. పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా వాకిటి శ్రీహరి హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, నేతలు బాలక్రిష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సిద్దార్థ రెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్,నాగరాజ్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిలతోపాటు ముస్లిం మైనారిటీ అతిథులు ఎక్స్ జోనల్ మైనారిటీ ప్రెసిడెంట్ బాబాఖాన్ సాబ్, వహాజ్ బాబా సాబ్, తెహ్రీక్ ముస్లిం షబ్బాన్ అధ్యక్షుడు ముస్తాక్ మాలిక్ సాహిబ్, హైకోర్ట్ అడ్వకేట్ మహ్మద్ షకీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మఖ్తల్ నుంచి ధన్వాడకు చిట్టెంను పంపించే రోజులు అతిదగ్గరలో ఉందన్నారు. మఖ్తల్‌లో ప్రశాంతమైన వాతావరణం ఉందని, రంజాన్ పండుగ సందర్భంలో హిందువులు శుభాకాంక్షలు చెప్పడం, వినాయక నిమజ్జనం సమయంలోముస్లిం సోదరులు మంచినీటి సౌకర్యం కల్పించడం లాంటివి చాలా అరుదని, మఖ్తల్ లో మాత్రమే సాధ్యమన్నారు. ముప్పై ఏళ్లపాటు తాను ఎవరిపైనా చేయి చేసుకోలేదని, తాను అవసరమైతే గొంతు కోసుకుంటాను కానీ ఎవరిమీదా చేయి ఎత్తనీయనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్‌ను ప్రకటించిందని, ఇందులో భాగంగా 4వేల కోట్ల బడ్జెట్, సబ్సిడీరుణాల కోసం వేయి కోట్లు, టెన్త్ తర్వాత పదివేలు, ఇంటర్‌కు 15వేలు, డిగ్రీకి 25వేలు, పీజీకి లక్ష రూపాయలు అందిస్తామని అన్నారు. కొత్తగా పెళ్లైన జంటలకు లక్షా 60వేలు, ఇమామ్‌లు, మౌజన్, పాస్టర్ల గౌరవ వేతనంను 12వేలకు పెంచుతామన్నారు. ముస్లిం మైనారిటీ నేతలు మాట్లాడుతూ, బీజేపీ ఆరెస్సెస్ లతో దోస్తీ చేస్తున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు పలకవద్దని సూచించారు. హరీశ్ రావు మాట్లాడుతూ 12 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపించామిని అన్నారని, అయితే పలు సందర్భాల్లో బీజేపీకి మద్దతు పలికారని మరి ముస్లిం రిజర్వేషన్ బిల్లును ఎందుకు పాస్ చేయించలేకపోయారన ప్రశ్నించారు. టీఎస్ పీఎస్పీ చైర్మన్‌గా, 11 యూనివర్సిటీల్లో ఒక్క ముస్లింను కూడా వీసీగా నియమించలేకపోయారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. మఖ్తల్ ప్రాంతంలో అనేక వక్ఫ్ భూములు కబ్జాకు గురయ్యాయని, వాటన్నింటికీ విముక్తి కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మఖ్తల్ ఎంఐఎం టౌన్ అధ్యక్షుడు జాహెద్ అలీ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో ఓవర్సీస్ మైనారిటీ నేత మహ్మద్ నోమన్, మైనారిటీ నేతలు నూరుద్దీన్, శంషుద్దీన్, అయూబ్ ఖాన్, ఫయాజ్, రహీంపటేల్, శాలం బిన్ ఉమర్, నేతలు రామారావు , కోళ్ళ వెంకటేష్, కావలి శ్రీహరి, కావలి ఆంజనేయులు, లక్ష్మణ్, మైనారిటీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.